స్వర్ణ భారత జ్యోతి
తెలుగు దినపత్రిక

SBJ NEWS స్వర్ణ భారత జ్యోతి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 25, రంగారెడ్డి ఎడిటర్ : జగన్ గౌడ్ బుధవారం 16-4-2025 పేజీలు : 08 వెల : 03/-


కొండమల్లేపల్లిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన రాష్ట్ర ఆహార కమిషన్

3

# భూ భారతి మహా అద్భుతం



- సీఎల్పీ భేటీలో రేవంత్ రెడ్డి
- ప్రజా ప్రభుత్వంలోని పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుంది
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదు
- తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరి
- ప్రతి ఎమ్మెల్యే ప్రజలతో మమేకం కావాలి
- గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలి

హైదరాబాద్ :ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మనం తీసుకున్న గొప్ప నిర్ణయాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో నేడు జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు మన ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. భూ భారతి ఓ మహాద్భుతమని కొనియాడారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుతమైందన్నారు. ఆనాడు 2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండిపోతుందన్నారు. మనం ఎంత మంచి చేసినా.. ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదని, మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నిన్న మొన్నటి దాకా కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారని, ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారని విమర్శించారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి, బిక్కిరి అవుతున్నారన్నారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు. కులగణన మోదీకి మరణశాసనం రాయబోతోందని, దేశంలో తెలంగాణ మోడల్ పై చర్చ జరుగుతోందన్నారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయని చెప్పారు. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. సన్న బియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్ అని సీఎం స్పష్టం చేశారు.
సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి ని రైతులకు చేరువ అయ్యేలా చూడాలన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్లు పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ది దారులకు ఇందిరమ్మ ఇండ్లు అందాలన్నారు. దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు.
సీఎం మాట్లాడుతూ కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించామన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చామని, ఇది మన పారదర్శక పాలనకు నిదర్శనమని అన్నారు. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని, అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని గుర్తు చేశారు.ప్రతి ఎమ్మెల్యే ప్రజలతో మమేకమవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో ప్రతీ గ్రామం పర్యటించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. తాను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకం అవడానికే సమయం కేటాయిస్తానని చెప్పారు. హెచ్ సీ యూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో ఒక అబద్ధపు ప్రచారం చేసిందన్నారు. ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారని, బీజేపీ, బీఆరెస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి ఇవ్వాలని సీఎల్పీ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ లోని నోవాటెల్

మిగతా 2లో



## రాహుల్ , సోనియా గాంధీపై ఈడీ చార్జిషీట్

- మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ
- కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేరును కూడా చేర్చిన ఈడీ
- ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, కాంగ్రెస్ ఓవర్సీస్ చీఫ్ సామ్ పిట్రోడాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేటి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ చార్జిషీట్ దాఖలు చేసింది. గాంధీ కుటుంబంపై తొలి ఛార్జ్‌షీట్ దాఖలైంది. సుమన్ దూబే, ఇతరుల పేర్లు ఛార్జ్ షీట్‌లో చేర్చారు. ఈడీ ఫిర్యాదుపై ఈ నెల 25న రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరుగనున్నది. ఇప్పటికే నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తునకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో, ఈడి ఇప్పటికే రూ.64 కోట్లకు పైగా ఆస్తులను జప్తు చేసింది. రౌస్ అవెన్యూ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్ పై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేష్ స్పందిస్తూ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరికొందరిపై చార్జిషీట్ దాఖలు చేయడం ప్రధానమంత్రి, హోంమంత్రి ప్రతీకార, బెదిరింపు రాజకీయాలకు ఒక ఉదాహరణ అని అన్నారు.నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసు ఏమిటి?నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసు ఇండియన్ లిమిటెడ్, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ నేషనల్ హెరాల్డ్

మిగతా 2లో



## ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు చంద్రబాబు కేబినేట్ ఓకే

వెలగపూడి : ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్కుఏపి మంత్రి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.
ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు నిర్వహించిన ఏపీ కేబినెట్ భేటిలో మొత్తం 24 అంశాలపై మంత్రులు చర్చించారు.. వాటిలో కొన్నింటికి ఆమోద ముద్ర లభించగా, మరికొన్నింటిపై మరోసారి చర్చించాలని నిర్ణయించారు. జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిపారు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. జాతీయ ఎస్సీ కమిషన్ పరిశీలన తర్వాత తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. దీనిని సూత్రప్రాయంగా ఆమోదించింది కేబినేట్. ఇక దీనిపై ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినేట్ నిర్ణయం తీసుకుంది. అలాగే మంత్రి వర్గం సీఆర్డిఏ 46 ఆధారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 617 కోట్లతో అసెంబ్లీ బేస్ మెంట్ ం జీ ం 3 ం వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు ం పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు,ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఏ

మిగతా 2లో

## కేసీఆర్ మంచివారు... నేను రౌడీ టైప్: ఎమ్మెల్సీ కవిత



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరింపులకు గురి చేస్తే సహించేది లేదని, వారి పేర్లను 'పింక్ బుక్'లో రాసి పెడతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్వరంతో హెచ్చరించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు కాంగ్రెస్ నేతల తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ 24వ వార్షికోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా

మిగతా 2లో

## జమ్మూ కాశ్మీర్‌కు అతి త్వరలో రాష్ట్ర హోదా పునరుద్ధరణ



- సిఎం ఒమర్ అబ్దుల్లా ఆశాభావం
- అందుకు సమయం ఆసన్నమైంది

2లో

## ఢిల్లీ, ముంబై రెడ్ జోన్‌లో ఉన్నాయి...

- ఢిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు ఖాయం: గడ్కరీ
- పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజల ఆయుర్దాయం తగ్గుతుందన్న గడ్కరీ
- పజలు శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని సూచన



2



## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం

- నోవాటెల్‌లో సీఎం ఎక్కిన లిఫ్ట్ లో స్వల్ప అంతరాయం
- 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్ లో 13 మంది ఎక్కడంతో మొరాయింపు

2లో

## వడదెబ్బతో మరణిస్తే రూ.4లక్షలు



2

# కొండమల్లేపల్లిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన రాష్ట్ర ఆహార కమిషన్

### చౌక ధర దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల తనిఖీ

### ఆయా పథకాల అమలుపై లబ్ధిదారులతో ముఖాముఖి

### సంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్



**నల్లగొండ భారత జ్యోతి ప్రతినిధి** రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మంగళవారం నల్గొండ జిల్లా, గిరిజన ప్రాంతమైన కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జాతీయ ఆహార భద్రత చట్టం- 2013 అమలు తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషన్ ఒక చౌక ధర దుకాణాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ,హాస్టల్ ను తనిఖీ చేశారు.ఆయా ప్రభుత్వ సంస్థల తనిఖీ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పౌష్టికాహారం విషయంలో ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల తనిఖీ సందర్భంగా విద్యార్థులకు విద్యతో పాటు, క్రీడలపట్ల శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. పాఠశాలల్లో పెరటి తోటలు పెంచాలని అన్నారు. ముందుగా కొండ మల్లేపల్లి పాల శీతలీకరణ కేంద్రంలోని విశ్రాంతి గృహం వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా సీనియర్ అధికారులు కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమిషన్ మండల కేంద్రంలోని 3 వ నెంబర్ చౌకధర దుకాణాన్ని తనిఖీ చేసి బియ్యం, రేషన్ సరుకుల సరఫరా గురించి ఆరా తీశారు. స్టాక్ ఎంత ఉందని? రికార్డ్స్ నిర్వహిస్తున్నారా? తూకం ఎలా ఇస్తున్నారు ?సన్న బియ్యం లో నూకలు ఏమైనా వస్తున్నాయా? బియ్యం బాగానే ఉన్నాయా? లబ్ధిదారులు సన్న బియ్యం పట్ల ఎలా స్పందిస్తున్నారని? కమిషన్ సభ్యులు డీలర్ కిషోర్ ను ప్రశ్నించారు. ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే ఫిర్యాదు చేసేందుకు నోడల్ అధికారి ,ఇతర అధికారుల పేర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారా ?ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారా ?అని అడిగారు.తన దుకాణానికి 196 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రతినెల కేటాయించడం జరుగుతుందని, అయితే దొడ్డు బియ్యం ఉన్నప్పుడు వాటిని పంపిణీ చేసేందుకు కనీసం 15 రోజులు పట్టేదని, కానీ సన్న బియ్యం వచ్చిన తర్వాత కేవలం 4 రోజుల్లోనే బియ్యం మొత్తం పంపిణీ పూర్తయిందని, సన్న బియ్యం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి నూకలు రావట్లేదని, మంచిగానే వస్తున్నాయని బాగానే ఉందని తెలిపారు. అక్కడే ఉన్న సన్న బియ్యం లబ్ధిదారులు శ్రీనివాస్ తో కమిషన్ సభ్యులు ముఖాముఖి మాట్లాడారు. తాను ఈ నెల 24 కిలోల సన్న బియ్యం తీసుకున్నానని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, పాత బియ్యం లాగే సన్న బియ్యం ఉన్నాయని, ఇవే బియ్యం బయట 50 రూపాయలకు దొరుకుతున్నాయని, ఇలాంటి బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం పేదవాడికి చాలా సంతోషమని, బియ్యం పంపిణీ లో ఎలాంటి సమస్యలు లేదని ,డీలర్ సైతం ఎలాంటి ఇబ్బందులకు గురి చేయటం లేదని శ్రీనివాస్ కమిషన్ కు తెలియజేశారు .ఆ తర్వాత కమిషన్ కొండమల్లేపల్లి మండలం దోనియాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలతో ముఖాముఖి మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని ?గర్భినీ స్త్రీలు ఎంతమంది ఉన్నారని? ప్రతిరోజు క్రమం తప్పకుండా పిల్లలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం కోసం కేంద్రానికి వస్తున్నారా? ఎలాంటి పౌష్టికాహారాన్ని ఇస్తున్నారని ?గుడ్డు సైజు బాగుందా? పౌష్టికాహారం ఇక్కడే తింటున్నారా లేక ఇంటికి తీసుకెళు తున్నారా? పాలు, గుడ్లు, అన్ని సక్రమంగా ఇచ్చారా? లేక ఏమైనా సమస్యలు ఉన్నాయా? రోజు ఇస్తున్నారా? అని అడిగారు. ,కాగా ఈ కేంద్రంలో 14 మంది పిల్లలకు మంగళవారం 10 మంది హాజరయ్యారని, 6 గురు గర్భిణీ స్త్రీలకు గాను, ముగ్గురు హాజరయ్యారని, పాలు, గుడ్లు, పండ్లు ఇక్కడే ఇవ్వడం జరుగుతుందని, ప్రతిరోజు వీటిని పంపిణీ చేస్తున్నామని నిర్వాహకురాలు బుచ్చమ్మ తెలుపగా.. గర్భిణీ స్త్రీలతో కమిషన్ సభ్యులు మాట్లాడి నిర్ధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు పాలు, కందిపప్పు, తనిఖీ చేశారు. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఒక్కరికోసం పెద్ద పాల ప్యాకెట్ విప్పడం వల్ల పాలు వృధా కాకుండా చిన్న ప్యాకెట్లు ఇస్తే అందరికీ సరిపోయే విధంగా ఏర్పాటు చేయవచ్చని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం పిల్లలతో బారు ముఖా ముఖి మాట్లాడి రైమ్ పాదించుకొన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు ఇబ్బందులు పడకుండా వారి పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గర్భిణీ, బాలింతలు వారి సమస్యలను తీర్చేందుకే ఫుడ్ కమిషన్ ఉందని తెలిపారు.అనంతరం కమిషన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించి వంటగదిని మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు .ఎంతమంది విద్యార్థులు ఉన్నారని? ఎంత వండుతున్నారని? రికార్డులు నిర్వహిస్తున్నారా? ఎన్ని కిలోలు వండారు? అని వంటవారిని అడిగారు.

చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు, శారీరక శ్రమ ఉండే విధంగా ఆటలాడించాలని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే వారు ఏదైనా సాధించడానికి ఉంటుందని, శారీరక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని, పాఠశాలలో బడి తోటను పెంచాలని, ఆహార భద్రత అధికారితో అప్పుడప్పుడు వంటలను తనిఖీ చేయించాలని సూచించారు.ఆ తర్వాత కమిషన్ సభ్యులు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్ ను, మధ్యాహ్నం భోజనం, వంట సరుకులు తనిఖీచేశారు. గుడ్లు సరిగా ఇస్తున్నారా? రికార్డులు నిర్వహిస్తున్నారా? అని అడిగారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జెడ్పి సీఈవో కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణ వేణి, డీఈఓ బిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తహసిల్దార్ అన్వర్, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తదితరులు కమిషన్ వెంట ఉన్నారు.

# అన్న లెక్క అన్నదే..! నా లెక్క నాదే..!!

### మంత్రి పదవిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయం

### ఒక్క లేఖతో మంత్రి పదవికి చెక్ పెట్టే ప్రయత్నం



**నల్లగొండ భారత జ్యోతి ప్రతినిధి** అన్నయ్య ఆల్ రెడీ మినిస్టర్. ఆయన నల్లగొండ ఎమ్మెల్యే. అయినా సరే అన్న లెక్క అన్నదే. నా లెక్క నాదే. ఇదే మంత్రి పదవిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయం. అందుకే మినిస్టర్ పోస్టు కోసం గట్టిగా అడిగేస్తున్నారు. కానీ ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులెట్లా..? అనేది కాంగ్రెస్‌లో జరుగుతున్న చర్చ. దానికి కూడా దిమ్మతిరిగిపోయే ఎగ్జాంపుల్ ఒకటి చెప్పారు రాజగోపాల్ రెడ్డిఇండియన్ క్రికెట్ టీమ్‌లో ఒకప్పుడు యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ ఇద్దరూ ప్రాతినిధ్యం వహించలేదా..? వాళ్లకు లేనిది ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులిస్తే తప్పా..? అని కాస్త లాజికల్‌గానే అడుగుతున్నారు. భువనగిరి ఎంపీ సీటు గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చిందని గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయంగా కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఎంత పట్టు ఉందో వేరే చెప్పక్కర్లేదు. వాళ్లు ఫోకస్ పెడితే ఉమ్మడి జిల్లాలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లు గెలిపించగలిగే సత్తా, స్థోమత ఉన్నోళ్లనే అభిప్రాయం ఉంది. వాళ్ల స్టామినా ఏమిటో తెలుసు కాబట్టే కాంగ్రెస్ పార్టీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ముందే మంత్రి పదవి కట్టబెట్టేసింది. ఇప్పుడు ఆయన తమ్ముడు రాజగోపాల్ రెడ్డి కూడా మినిస్టర్ రేసులో ఉన్నారు. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రులుగా ఉన్నారు. ఇదే వర్గానికి చెందినరాజగోపాల్ రెడ్డి కూడా మినిస్టర్ పోస్టు ఆశిస్తున్నారు. ఇది ఎప్పట్నుంచో నడుస్తున్న వ్యవహారమే. కానీ ఇటీవలే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి రాసిన ఓ లేఖ నల్గొండ రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. నల్గొండ జిల్లా నేత అయి ఉండి, రంగారెడ్డి జిల్లా నేతకు మంత్రి పదవి ఇవ్వాలని జానారెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి లేఖ రాశారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.పొలిటికల్‌గా జానారెడ్డి ఇప్పుడు యాక్టివ్‌గా లేరు. ఆయన ఇద్దరు కుమారులు యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వచ్చేశారు. ఒక కుమారుడు ఎమ్మెల్యేగా, ఇంకో కొడుకు ఎంపీగా గెలిచారు. జానారెడ్డి తన కుమారుల రాజకీయ భవిష్యత్‌ని దృష్టిలో ఉంచుకొనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలివిగా చెక్ పెట్టాలని చూస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే కోమటిరెడ్డి బ్రదర్స్‌లో ఒకరికి మంత్రి పదవి ఉంది. మళ్లీ రాజగోపాల్ రెడ్డికి కూడా మినిస్టర్ పదవి దక్కితే, ఇక జిల్లాలో తన ఫ్యామిలీ రాజకీయంగా ఎదగడం కష్టమవుతుందనే ఆలోచనతోనే, జానారెడ్డి ఇలా చేశారనే చర్చ జరుగుతోంది. దానికి తగ్గట్లే 30 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి, ఇప్పుడు రంగారెడ్డి జిల్లా నేతలకు మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎందుకొచ్చిందని, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగానే అడిగేస్తున్నారు. తన మంత్రి పదవి విషయంలో జానారెడ్డి లాంటివాళ్లు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్యానించడంతో, పెద్దాయన ఆ లేఖ ఎందుకు రాశారో ఇప్పుడిప్పుడే అందరికీ అర్థమవుతోంది.

మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి విషయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నేతల నుంచి మంచి మద్దతే ఉంది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సపోర్ట్ రాజగోపాల్ రెడ్డికే ఉంది. వాళ్లంతా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోసం ఎక్కడ సంతకం చేయమన్నా చేస్తామంటున్నారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే పార్టీ, ప్రభుత్వం మరింత బలపడుతుందని భావిస్తున్నట్లు బహిరంగంగానే చెబుతున్నారు. కానీ ఇప్పటికే ఈ విషయంలో జానారెడ్డి తన రాజకీయ చాణక్యం ప్రదర్శించేశారు. నల్గొండ జిల్లా నేతగా ఉండి కూడా రంగారెడ్డి జిల్లా నాయకుడికి ఓ మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానానికి లేఖ రాసి పొలిటికల్ హీట్ పెంచేశారు. ఇది జరిగిన తర్వాత, పార్టీలో సీనియర్ నాయకుడిగా జానారెడ్డి అన్ని జిల్లాల నేతలకు న్యాయం జరగాలనే లేఖ రాశారని అంతా అనుకున్నారు. కానీ ఆయన లెటర్ ఎందుకు రాశారో అర్థమవుతుండటంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాబినెట్ బెర్త్‌కు జానారెడ్డి ఒక్క లేఖతో ఎర్త్ పెట్టాలని చూస్తున్నారన్న చర్చ సాగుతోంది.

# రాజగోపాల్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

### కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిందే జానా రెడ్డి

### మంత్రి పదవి వస్తే జానా రెడ్డి ఎందుకు అడ్డుకుంటాడు

### తడి బట్టలతో ప్రమాణానికి సిద్ధమా

### మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్



**నల్లగొండ భారత జ్యోతి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో నీతి నిజాయితీ నైతిక విలువలతో రాజకీయాలు సాగించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరం అని మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ మంగళవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వ్యూహాలతో కుందూరు జానారెడ్డి గతంలో పార్టీని విడిచి వెళ్లిన వారిని సైతం కాంగ్రెస్లోకి తీసుకువచ్చి వారిని కూడా గెలిపించిన ఘనత జానారెడ్డిది. 2009లో కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఎంపీ భువనగిరి అభ్యర్థిగా ప్రకటిస్తే అందరినీ సమన్వయం చేసింది జానా రెడ్డి అన్నది జగమెరిగిన సత్య మని 2014లో భువనగిరి ఎంపీగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓడిపోతే 2017 లో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని బరిలో నిలిపి గెలిపించిన ఘనత కూడా జానారెడ్డి కదా అని పేర్కొన్నారు. 2018 ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి గెలిచాక ఖాళీ అయిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సీటును రాజగోపాల్ రెడ్డి సతీమణికి కాంగ్రెస్ పార్టీ ఇవ్వటం జరిగిందన్నారు. ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నార్కెట్పల్లి జడ్పిటిసిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడు మోహన్ రెడ్డిని జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దింపిందే జానా రెడ్డి కదా అని ప్రశ్నించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ నల్లగొండ జిల్లాలో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిందే జానా రెడ్డి ఇంటి నుంచి అలాంటిది రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే జానా రెడ్డి ఎందుకు అడ్డుకుంటారని ప్రశ్నించారు. తమ ఉనికి కోసం రాజగోపాల్ రెడ్డి ఎప్పుడు పాకులాడుతుంటారని దుయ్యబట్టారు. ఇన్ని అవకాశాలు ఇచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి 2018 లో గెలిచి ఆ తర్వాత బిజెపిలోకి వెళ్లి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నేతలను పార్టీని దూషించినప్పటికీ తిరిగి 2023 కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ప్రయత్నాలు చేసిందే జానా రెడ్డి తో కదా ఆ విషయాన్ని మరెందుకు మీడియాకు చెప్పడం లేదని కాంగ్రెస్ పార్టీని వీడి వెళ్లిన నేతలందరినీ జానా రెడ్డి సూచనల మేరకే కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చిన విషయం రాజగోపాల్ రెడ్డికి తెలియంది కాదన్నారు. మీరు నమ్మే గోప్లాయిపల్లి వేణుగోపాలస్వామి దేవాలయంలో తడి బట్టలతో ప్రమాణానికి సిద్ధమా అని రాజా రమేష్ సవాల్ విసిరారు. అందరివాడుగా పేరు ఉన్న జానా రెడ్డి ని బ్లాక్ మెయిల్ చేసావ్ బెదిరించే పదవులు తెచ్చుకుంటామంటే అది అసాధ్యమని అన్నారు. ఏ లెక్కన చూసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరిన నాటి నుంచే కాంగ్రెస్ పార్టీ నాయకుడని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. పార్టీకి డెడ్ లైన్లు పెట్టడం నోటికి ఏది వస్తే మాట్లాడడం ఇప్పటికైనా రాజగోపాల్ రెడ్డి మానుకోకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ రాహుల్ గాంధీ కి ఫిర్యాదు చేస్తామన్నారు..

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ టాప్ మెంబర్ గా మధుసూదన్ చందక్



**హైదరాబాద్ ఏప్రిల్ 15 ( భారత జ్యోతి)** “ ఆర్ట్ ఆఫ్ లివింగ్ “ రిజిస్టర్ చారిటబుల్ ట్రస్ట్ తెలంగాణ టాప్ సభ్యుడుగా బిజెపి నాయకుడు శ్రీరామ్ గ్రూప్ ఎలక్ట్రికల్ అధినేత మధుసూదన్ చెందక్ నామినేటెడ్ అయ్యారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ మూమెంట్ లోని అన్ని ట్రస్టులకు ప్రాతినిధ్యం వహించే ఏకీకృత రాష్ట్ర అపెక్స్ బాడీ ఉంది. ఈ అపెక్స్ బాడీ మొత్తం సమన్వయం సహకారం వనరుల యొక్క వాంఛనీయ వినియోగంపై దృష్టి సారిస్తుంది. విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం అపెక్స్ బాడీ సభ్యుడు గౌరవప్రదమైన పదవి. ఈ సంస్థకు సమర్థవంతంగా ప్రాతినిధ్య వహించడం ట్రస్ట్ యొక్క విధానాలు రాష్ట్రంలో అమలయ్యేలా చూడడం అపెక్స్ సభ్యుని యొక్క విస్తృతమైన పాత్ర. ఈ బాడీకి అవసరమైతే ట్రస్టీల బోర్డు ద్వారా నిర్దిష్ట విశ్వసనీయ బాధ్యతలు కేటాయించబడతాయి. తెలంగాణ ఆర్ట్ ఆఫ్ లివింగ్ టాప్ మెంబర్ గా నామినేటెడ్ అయినందుకు శ్రీ శ్రీ శ్రీ రవిశంకర్ గురుదేవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్ట్ ఆఫ్ లీవింగ్ ట్రస్ట్ కు తాను చురుకుగా నిజాయితీతో ప్రాతినిధ్యం వహిస్తానని సంస్థ విధానాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ టాప్ మెంబర్ గా మధుసూదన్ చందక్



**హైదరాబాద్ ఏప్రిల్ 15 ( భారత జ్యోతి)** “ ఆర్ట్ ఆఫ్ లివింగ్ “ రిజిస్టర్ చారిటబుల్ ట్రస్ట్ తెలంగాణ టాప్ సభ్యుడుగా బిజెపి నాయకుడు శ్రీరామ్ గ్రూప్ ఎలక్ట్రికల్ అధినేత మధుసూదన్ చెందక్ నామినేటెడ్ అయ్యారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ మూమెంట్ లోని అన్ని ట్రస్టులకు ప్రాతినిధ్యం వహించే ఏకీకృత రాష్ట్ర అపెక్స్ బాడీ ఉంది. ఈ అపెక్స్ బాడీ మొత్తం సమన్వయం సహకారం వనరుల యొక్క వాంఛనీయ వినియోగంపై దృష్టి సారిస్తుంది. విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం అపెక్స్ బాడీ సభ్యుడు గౌరవప్రదమైన పదవి. ఈ సంస్థకు సమర్థవంతంగా ప్రాతినిధ్య వహించడం ట్రస్ట్ యొక్క విధానాలు రాష్ట్రంలో అమలయ్యేలా చూడడం అపెక్స్ సభ్యుని యొక్క విస్తృతమైన పాత్ర. ఈ బాడీకి అవసరమైతే ట్రస్టీల బోర్డు ద్వారా నిర్దిష్ట విశ్వసనీయ బాధ్యతలు కేటాయించబడతాయి. తెలంగాణ ఆర్ట్ ఆఫ్ లివింగ్ టాప్ మెంబర్ గా నామినేటెడ్ అయినందుకు శ్రీ శ్రీ శ్రీ రవిశంకర్ గురుదేవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్ట్ ఆఫ్ లీవింగ్ ట్రస్ట్ కు తాను చురుకుగా నిజాయితీతో ప్రాతినిధ్యం వహిస్తానని సంస్థ విధానాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా






**నల్లగొండ టౌన్ భారత జ్యోతి** అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు సంవత్సరాలుగా నిరుపేదలకు,వితంతు, వికలాంగుల, ఒంటరి స్త్రీలకు పెన్షన్ ఇవ్వడం లేదని, దరఖాస్తు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకిచిన వాగ్దానాలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వంమే ప్రతి మహిళలకు ఇన్సూరెన్స్ కట్టాలని, పేదలకు సంక్షేమ పథకాలు సన్న బియ్యం అందాలంటే రేషన్ కార్డులు తప్పనిసరి అని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ప్రతి మహిళకు 2500 ఉపాధి హామీ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీ బుట్టల బుట్ట దాఖలు అయిందని విమర్శించారు. ప్రతి మహిళను లక్షాధికారిన చేస్తామన్న వాగ్దానం అమలు చేయాలని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలిబోయిన వరలక్ష్మి,రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ, నిమ్మలా పద్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ భూతం అరుణ కుమారి తుమ్మలా పద్మ, ఎస్.కె సుల్తానా, ఊర్మిళ, అరుణ ,ఇందిరా శశికల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 81 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి

### వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు



**నల్లగొండ టౌన్ భారత జ్యోతి** జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ కుటుంబాల వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, వీఆర్ఏ జేఏసి రాష్ట్ర నాయకులు కె నగేష్ కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ కలెక్టరేట్ ఏవో మోతిలాల్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి వివిధ ప్రభుత్వ శాఖల్లో పే స్కేల్ ఇస్తూ గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని అప్పట్లోనే 61 సంవత్సరాలు పూర్తయిన వీఆర్ఏల కుటుంబాల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడానికి జీవో నెంబర్ 81 తీసుకువచ్చారని తెలియచేశారు.ఇంతవరకు జీవోను అమలు చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీఆర్ఏలంతా దళిత, గిరిజన పేద వర్గాలని తరతరాలుగా ఈ వ్యవస్థలో ఉన్నారని,అనేకమంది పీజీలు డిగ్రీలు పూర్తి చేసి ఇప్పటికే రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు.వీఆర్ఏలు తమ పే స్కేల్ కోసం పోరాడుతున్నప్పుడు అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉన్న రేవంత్ రెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలిపారని, తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలియచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీఆర్ఏల సమస్యలు పరిష్కారానికి ఒక కమిటీని వేసి 13 నెలలు గడిచిన అతిగతి లేదని విమర్శించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రెవెన్యూ మంత్రి భూ భారతి తెచ్చిన అనంతరం వీరిని పర్మినెంట్ చేస్తామని అన్నారని వెంటనే మాట నిలబెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధాకర్, వెంకన్న, మట్టయ్య, రామకృష్ణ, సుధాకర్, మట్టయ్య, మహబూబ్ అలీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు చిక్కిన అవినీతి తిమింగలం..

### ఓ కాంట్రాక్టు నిమిత్తం 2 లక్షల 20 వేలు లంచం డిమాండ్..

### లంచం తీసుకుంటూ పట్టుబడిన శేరిలింగంపల్లి అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్..



**భారత జ్యోతి,శేరిలింగంపల్లి:**లంచం తీసుకుంటూ ఓ అవినీతి అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు.శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ గా శ్రీనివాస్ విధులు నిర్వర్తిస్తున్నాడు. దీంతోపాటు గత కొంతకాలంగా చాంద్రాయణగుట్ట సర్కిల్ లో అర్బన్ బయోడైవర్సిటి విభాగం ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు.హచాంద్రాయణ గుట్ట సర్కిల్లోహకాంట్రాక్టుకు సంబంధించి ఓ కాంట్రాక్టర్ వద్ద శ్రీనివాస్హరూ . 2 లక్షల 20 వేలు డిమాండ్ చేశాడు. దీంతో తొలివిడతగాహరూ. లక్ష 50 వేలు ముట్టచెప్పాడు. మరో రూ. 70వేలు లంచం ఇవ్వాల్సి ఉన్నది. 70 వేలు లంచం డబ్బులు తీసుకొని సదరు కాంట్రాక్టర్ ను శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికిహ మంగళవారం రావాలని శ్రీనివాస్ సూచించాడు.హఈ విషయమై ముందుగా అవినీతి నిరోధక శాఖ అధికారులకు సదరు కాంట్రాక్టర్ పిర్యాదు చేశాడు. దీంతో రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ అధ్వర్యంలో అక్కడ మాటు వేసి ఉన్నారు.హఅతని వద్ద నుండి శ్రీనివాస్ రూ. 70 వేలు లంచం డబ్బులు తీసుకుంటుటండగానే ఏసీబీ అధికారులుహరెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## జిహెచ్ఎంసి కార్పొరేటర్ లచ్చిరెడ్డి ని కలిసిన బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం



**బి.ఎన్.రెడ్డి నగర్ ఏప్రిల్ 15(భారత జ్యోతి )** నూతనంగా ఏర్పాటు అయిన అర్జున్ రెడ్డి నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది. అదేవిదంగా కాలనీ సమస్యలు పరిస్కారం చేయాలనీ కోరడం జరిగింది. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నా దృష్టికి వచ్చిన సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి ప్రధాన కార్యదర్శి ధనరాజ్ ట్రెజరర్ నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు రాములు జాయింట్ సెక్రెటరీ రవి కిరణ్ రెడ్డి కల్చరల్ సెక్రటరీ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు అలెగ్జాండర్ సత్యనారాయణ మల్లారెడ్డి గోపాల్ అజయ్ కాశిరెడ్డి శ్రీనివాస్ గౌడ్ రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పోలీసు అధికారుల ద్వారా

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం

### యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ భారత జ్యోతి ప్రతినిధి**గ్రామ పోలీసు అధికారులు ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు,ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కలుగుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం మాడుగుల పల్లి మండల పరిధిలోని ఆగమోత్కూర్ గ్రామానికి సందర్శించి మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య సత్స%శీ%బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఓ గారికి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకి అలవాటు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఎవరైనా గ్రామంలో గాంజా ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. పోలీస్ శాఖలో ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో గ్రామంలో ముగ్గురికి ఉపాధి అవకాశం కలిగినందుకు అభినందనలు తెలిపారు.





ఇలాగే యువత గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,రూరల సిఐ పి.యం.డి ప్రసాద్,ఎస్ఐ కృష్ణయ్య, వీపీఓ సైది రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్యక్రమాలను

# సమర్ధవంతంగా అమలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ భారత జ్యోతి ప్రతినిధి** పేద ప్రజలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, కౌమార బాలికలకు పౌష్టికాహార పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా నల్గొండ జిల్లాలో ఆహార భద్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ కు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మంగళవారం జిల్లాలోని కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలో జాతీయ ఆహార భద్రత చట్టం -2013 అమలు తీరును వివిధ సంస్థలలో పరిశీలించిన అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టర్ ను నల్గొండ లోని కలెక్టర్ కార్యాలయంలో కలిశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం జిల్లా కలెక్టర్ తో జరిగిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పట్ల పేద ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, దీనివల్ల వారికి పూర్తిగా ఆహార భద్రత అందుతున్నదని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సన్న బియ్యంతో భోజనం, పప్పు, బాలామృతం, గుడ్డు, పాలతో పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, అంతేకాక తృణధాన్యాలతో లడ్డూలను ప్రత్యేకంగా తయారు చేయించి గర్భిణీ స్త్రీలు, కౌమార బాలికలు రక్తహీనతతో బాధపడకుండా పంపిణీ చేస్తున్నామని చెప్పారు .దీంతోపాటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యాన్ని వినియోగిస్తున్నామని, అంతేకాక రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సైతం సన్నబియ్యంతో వారికి భోజనాన్ని అందిస్తున్నామని ,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారమే భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీంతో పేద ప్రజలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.నల్గొండ జిల్లా లో ముఖ్యంగా దేవరకొండ ప్రాంతంలో మాత శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల వాటిని తగ్గించేందుకుగాను ప్రత్యేక దృష్టిని ఏర్పాటు చేయడం జరిగిందని ,ఇందుకుగాను అక్కడి ప్రజలు మూఢనమ్మకాలను విడనాడి క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవడం, పరీక్షలు చేయించుకోవడం, డాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఆరోగ్యంగా ఉండే పిల్లలు పుట్టేందుకు చర్యలు తీసుకోవడం, బిడ్డ పుట్టిన తర్వాత ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా తీసుకున్న చర్యల వల్ల శిశు మరణాల శాతాన్ని తగ్గించామని, మాతృమరణాలు లేకుండా చేశామని చెప్పారు. అలాగే దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో వంద పడకలు ఉన్నప్పటికీ , ప్రతి రోజు 180 మంది వరకు ఓపి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని 200 పడకల స్థాయి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా ఇటీవలే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఉద్దేశించి పోషణ పక్షోత్సవాలలో భాగంగా పౌష్టికాహారం పై పెద్ద ఎత్తున అవగాహన





కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు .జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల టీబి కేసులను తగ్గించడంలో పురోగతి ఉందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం పాఠశాల, వసతి గృహాల విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీల ప్రకారం మెనూలోని అంశాలకు తగ్గట్టుగానే భోజనం పెడుతున్నామని, పెంచిన డైట్ చార్జీల వల్ల భోజనం నాణ్యత పెరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆహార కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మాట్లాడుతూ చౌక ధర దుకాణాలలో ఫిర్యాదులను తెలియజేసేందుకు ఫిర్యాదుల పెట్టను ఏర్పాటు చేయాలని, అలాగే నోడల్ అధికారుల నంబర్లను చౌక ధర దుకాణాలలో ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలలో పెద్ద సైజు పాల ప్యాకెట్లు ఇస్తున్నారని, దీనివల్ల ఒకరి కోసం పాల ప్యాకెట్లు ఓపెన్ చేయటం వల్ల వృధా అవుతున్నాయని, అలా కాకుండా చిన్న పాల ప్యాకెట్లు సరఫరా చేసే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని, ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, మైనార్టీ సంక్షేమ అధికారి విష్ణు, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# అంతరిక్షంలోకి ఇలా వెళ్లి అలా రావడానికి అన్ని కోట్లా...!

### అంతరిక్షంలోకి వెళ్లొచ్చిన పాప్ సింగర్ కేటీ పెర్రీ

### పెర్రీతో పాటు పలువురు మహిళా ప్రముఖులు కూడా స్పేస్ లోకి ఎంట్రీ

### సీటు రిజర్వేషన్ ఫీజే రూ.1.25 కోట్లు!

ప్రఖ్యాత అమెరికన్ పాప్ గాయని కేటీ పెర్రీ తన జీవితంలో ఒక అరుదైన ఘనతను సాధించారు. మరో ఐదుగురు మహిళలతో కలిసి ఆమె అంతరిక్షపు అంచు వరకు విజయవంతంగా ప్రయాణించి వచ్చారు. కేటీ పెర్రీతో పాటు ఈ సాహస యాత్రలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ కాబోయే భార్య లారెన్ శాంచెజ్, ప్రముఖ సీబీఎస్ వ్యాఖ్యాత గేల్ కింగ్, నాసా మాజీ రాకెట్ శాస్త్రవేత్త ఐషా బోవీ, శాస్త్రవేత్త అమండా గుయెన్, సినీ నిర్మాత కెరియాన్నె ఫ్లిన్ పాల్గొన్నారు. ఇది కేవలం 11 నిమిషాల రోదసి యాత్ర.కాగా, బ్లూ ఆరిజిన్ ద్వారా అంతరిక్ష యాత్ర చేయాలనుకునే వారు ఆ సంస్థ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారులకు కనీసం 18 ఏళ్లు నిండి ఉండాలి. అయితే, ఈ యాత్రకు టికెట్ ధర ఎంత అనేది బ్లూ ఆరిజిన్ అధికారికంగా ప్రకటించలేదు. రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభించడానికి 150,000 డాలర్లు (సుమారు రూ. 1.25 కోట్లు) డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని మాత్రం సమాచారం. 2021లో జరిగిన తొలి యాత్రలో ఒక సీటును వేలం వేయగా, అది ఏకంగా రూ. 240 కోట్లకు అమ్ముడైంది.అయితే, ఈ యాత్రకు అందరూ డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. గతంలో 'స్టార్ ట్రెక్' నటుడు విలియం షాట్నర్, అమెరికన్ టీవీ వ్యాఖ్యాత మైఖేల్ స్ట్రాహన్ వంటి ప్రముఖులు బ్లూ ఆరిజిన్ 'అతిథులు'గా ఉచితంగానే ప్రయాణించారు. "ఇది కేవలం డబ్బుకు సంబంధించిన విషయం కాదు. మీరు ఎవరు, మీకున్న సామాజిక పలుకుబడి, సంస్థ లక్ష్యాలకు మీరు సరిపోతారా? అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది" అని స్పేస్‌విఐపి అనే సంస్థ సహ వ్యవస్థాపకుడు రోమన్ చిపోరుఖా గతంలో పేర్కొన్నారు.

Published & Owner, Editor: Ch Jangaiah, Printing at Swarna Bharatha Jyothi Printers, # Plot No.17, Information Colony, Phase-2,Hayathnagar, Ranga Reddy District,Telangana. RNI No. APTEL/2007/20124, Cell: 9666282126,26, Email: swarnabharathajyothi2024@ gmail.com, Website: www.swarnabharathajyothi.com